REGD. NO. A 40 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 1-7-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 27

## సంజీవయ్య-సుబ్బారెడ్డి

### తన చర్య సమంజసమైనదని రుజువు జేసుకోలేక పోయాడు ముఖ్యమంత్రి!

గతమాసం దేశంమొత్తం దృష్టిని ఆకర్షించిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వ్యవహారం యీవారం మరలా ఆంధ్రశాసన సభలో ప్రస్తావనకువచ్చింది. గత 27 తేది శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తాను రాజీనామా యివ్వవలసిన పరిస్థితిని గురించి శాసన సభలో ప్రకటన చేశారు. శ్రీ సుబ్బారెడ్డి మీద తాను తీసుకున్న చర్యను ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శాసనసభలో సమర్థించుకున్నారు. ఇరువురి ప్రకటనలు పరస్పర ఆరోపణలుగా వున్నవి. వారిరువురి వాదముల సారాంశమిది —

#### సుబ్బారెడ్డి వాదము

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మంత్రివర్గం నుండి తన నిష్క్రమణ వ్యవహారాన్నంతటినీ, న్యాయమైన ఆచరణస్వేచ్ఛను అణచిన ఒక ఏకైకవ్యక్తికి, ఆ హక్కును యివ్వరాదనే ఒక రాజకీయమునకు జరిగిన అనుచితమైన ఘర్షణగా పోల్చారు. తనపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తీసుకున్న చర్య యీ దేశంయొక్క ప్రజాస్వామిక చరిత్రలో అసాధారణమైన విషయమనీ; ప్రజాస్వామ్య పరిరక్షకులనుకునే వారే యీ హక్కును నిరాకరించ బూనుకుంటే ప్రజాస్వామ్యం నిరర్థకం కాగలదనీ; ముప్ఫైయేండ్లుగా కాంగ్రెసులోవుంటూ, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న తనకు యీ శాస్త్ర పాటి ప్రజాస్వామిక హక్కుగూడ వ్యర్థమై పోతున్నదని బాధకలిగిస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డిగారన్నారు. ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కలిసి తయారుచేసిన ఎన్నికల సంఘ సభ్యుల జాబితాను తాను ఆమోదించలేదని చెప్పారు. ఎన్నికల సంఘానికి తానుచేసిన పోటీ, తనపై ఆరోపణలకు దిగజారి, ముఖ్యమంత్రికి తనలో విశ్వాసం లేదనే వ్యవహారం క్రింద మారిందనీ, ఒక వ్యక్తి చిత్తచాంచల్యానికి అనుగుణంగా తాను మంత్రివర్గంనుంచి నిష్క్రమించవలసి వచ్చిందని శ్రీ సుబ్బారెడ్డిగారన్నారు.

తనపైవచ్చిన ఆరోపణలకు సమాధానమిస్తూ, తాను యితరశాఖలనుండి కొన్ని ఫైళ్లు తెప్పించుకున్నది నిజమేనని కాని వాటిపై తనఅభిప్రాయాలు వ్రాయడంలో న్యాయం తప్పలేదనీ, రూల్సుప్రకారమే వ్యవహరించానని చెప్తూ, యితర శాఖల

—తరువాత 7-వ పేజీలో

# కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కాంగ్రెస్ నాయకులే కారకులు!

కాంగ్రెసులో క్రమశిక్షణ, బాధ్యతాజ్ఞానం, నాయకవర్గంలోనే లోపించిందనడానికి, రాష్ట్ర శాసనమండలికి రాయలసీమ స్థానిక సంస్థల నియోజకవర్గంనుంచి, శాసనసభ నియోజకవర్గం నుంచి జరిగిన ఎన్నికలే తార్కాణం.

రాయలసీమ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి కల ఎనిమిది స్థానాలలో ఏడింటికి కాంగ్రెసు పోటీ చేసింది. శాసనసభనుంచి కల 11 స్థానాలలో 9 యింటికి పోటీచేసింది. రెండు నియోజకవర్గాల నుంచి ఒక్కొక్క కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయినారు. రాయలసీమలో సంజీవరెడ్డి వర్గంవారు వ్యతిరేకంగా పనిచేయడంవల్ల స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారని ప్రదేశ కాంగ్రెసు నాయకత్వం ఆరోపిస్తున్నది. శాసనసభా నియోజక వర్గంలో అల్లూరి ప్రభృతులు కేవలం సంకుచితంగా స్వీయ ఎన్నికనే ప్రధానంగా పెట్టుకొని పని చేయడంవల్ల ఒక కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయినారని ఇతర్లు చెబుతున్నారు.

శాసనసభనుంచి ఎన్నిక కావడానికి అభ్యర్థికి కనీసం 24.001 వోట్లు రావాలి. అందుకని కాంగ్రెసు అభ్యర్థి ప్రతి ఒక్కరికి 25 మంది సభ్యులు తమ మొదటివోటు ఇవ్వాలని కాంగ్రెసుపార్టీ విప్ ఇచ్చారు. కాని వచ్చినవోట్లు ఈ విధంగా వున్నాయి: అల్లూరి సత్యనారాయణరాజు–20; ఎ. కిరియప్–26; మద్దూరి సుబ్బారెడ్డి–23; సైదా న్నిసా బేగం–23; మాదపాటి హనుమంతరావు–22; షేక్ గాలిబ్–22; అబు యూసుఫ్–22; వారేని లింగయ్య–21; లక్ష్మీకాయమ్మ–18; (వీరంతా కాంగ్రెసువారు). చిట్టా సుబ్బారావు (స్వతంత్ర)–28; స్వతంత్రపార్టీ సభ్యుడు యస్. రామిరెడ్డి–24; కమ్యూనిస్టు సభ్యుడు వి. సదాశివానీ–25;

—తరువాత 7-వ పేజీలో

### హైదరాబాదులేఖ

మా విలేఖరి

## ఎన్నికలకమిటీ ఎన్నికరద్దు?

ఆంధ్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి మే 8 తేది జరిగిన ఎన్నిక రద్దవుతుందా? అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారిని మంత్రివర్గం నుండి తొలగించి, ఆంధ్రకాంగ్రెస్‌లో అనైక్యతకు దారితీసిన యీ ఎన్నిక సక్రమంగా జరగలేదని, యీ ఎన్నికను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికాధికారి నిర్వహించాలేగాని, అధ్యక్షుడు నిర్వహించకూడదని; తొమ్మిదిమందికి ఓటుచేయాలనే అధ్యక్షుని రూలింగు కాంగ్రెస్ నిబంధనావళికి విరుద్ధమని వగైరా కారణాలతో యీ ఎన్నిక చెల్లదని కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి చేయబడిన పిర్యాదుపై కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ హైదరాబాదువచ్చి విచారణజరిపి పోయారు. దీనికి సంబంధించిన రాష్ట్రనాయకులు అందరిని కలుసుకొని మాట్లాడిపోయారు. ఈ ఎన్నిక సక్రమమేనని యిదివరలో మరొక కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ హైదరాబాదులోనే తన అభిప్రాయం వెలిబుచ్చివున్నారు.

దీనిపై యిప్పుడు విచారణ జరగడాన్నిబట్టి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రివర్గ వ్యతిరేక ధోరణినిబట్టి, ఆ ఎన్నిక రద్దు అవుతుందా అని ఊహించబడుతున్నది. శ్రీవారి శ్రీ బ్రహ్మానందా ప్రభృతి సభ్యులు తొమ్మిదిమందికి ఓటుచేయాలనే నిర్బంధాన్ని వ్యతిరేకించారని అంటారు. ఈ ఎన్నిక రద్దుగావడమంటూ జరిగితే, ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలు మరి అధ్వాన్న స్థితికి దిగజారగలవు.

## దీర్ఘరోగ వైద్య సలహా

* * *

క్షయ, వాతము, రక్తపోటు (Blood pressure), అన్ని రకముల గుండె జబ్బులు, బొల్లి, మూర్ఛ, కడుపునొప్పులు, తలనొప్పులు, మధుమేహము (Diabetes), బోదకాలు, కాళ్లపగులు, కురుపులు, (Corms & Fissures) మూత్రకోశములో రాళ్ళు, మూత్రకడుపునొప్పి, తెల్లబట్ట, బహిష్టు ఆగిపోవుట, చెవుడు, జలోదరము, స్త్రీయాటికా నరము, నరములకు సంబంధించిన అన్ని వ్యాధులు, చుండు బట్టతల, పాండువు, నిద్రలేకపోవుట, గనేరియా, సవాయి, కామెర్లు, మలబద్ధము, అజీర్ణ వ్యాధులు, కీళ్ల వాతం, కంటిజబ్బులు, పిచ్చి, ఉబ్బసం, సంతానములేకపోవుట, నపుంసకత్వము (ఏ వయస్సులో వచ్చినా గ్యారంటీగా నయంచేయబడును) పురుష అవయవమునకు సంబంధించిన అన్ని వ్యాధులు పూర్తిగా నిర్మూలించబడును.

మొల్లలు (Piles), ఆసన భగందరం (Pistula) కంటిపొర్లము (Premature Cataract), టాన్సిల్స్, ఎడినాయిడ్సు కంతులు మొదలగునవి ఆపరేషను లేకుండా నయముచేయబడును. మద్రాసు, రాయవెల్లూరు మొదలగు పెద్దపట్టణము లందు నయముగాని ఏ మొండివ్యాధులైనను పూర్తిగా నిర్మూలించబడును.

ఈ నెల 1 నుండి 6-వ తేదీ వరకు నెల్లూరు ప్రముఖహోటలులో: హోటల్ అజంతా, రూము నెం 2 రుజూ డాక్టరు జి. రాధాకృష్ణమూర్తిగారి (దీర్ఘరోగాల స్పెషలిస్టు) సలహా పొందండి.

Grams: NIRMALA. Phone: 280.

Students


For writing comfort

Please pick-up a Pilot Pen

at

Nirmala Coffee Works

TRUNK ROAD — NELLORE



# పాతవాటిని పాడుబెట్టి క్రొత్తరోడ్లు నిర్మించడం అభివృద్ధి ఔతుందా?

'ఈ రహదారి పరిస్థితి బాగులేదు' అనే బోర్డులతోబాటు 'ఈ రహదారి రాకపోకలకు మూసివేయబడింది' అనే బోర్డులుగూడా తగిలిస్తే బాగుంటుంది!

## కనుపర్తిపాడు రోడ్డు

అధ్వాన్నమనే దానికంటే తీవ్రమైన పదమేదైనావుంటే, అది వుపయోగించవలసినంత దుస్థితిలో వున్నది యీ రోడ్డు. నెల్లూరు నుండి వున్న నాలుగు మైళ్ళలో ఒక్క ఫర్లాంగు కూడా రాకపోకలకు యోగ్యంగా లేదు. పురాతనంగా వుండే రోడ్లకు 'ఈ రహదారి పరిస్థితి బాగులేదు' అనే బోర్డులు తగిలిస్తుంది హైవేస్‌శాఖ. అసలు పనికిరాని యిలాంటి రోడ్లకు 'ఈ రహదారి రాకపోకలకు మూసివేయబడింది' అనే బోర్డులు తగిలిస్తే బాగుండును! వున్న రోడ్లను మంచిస్థితిలో వుంచుతూ, క్రొత్తగా రోడ్లు నిర్మిస్తే అది అభివృద్ధి క్రిందకు వస్తుందిగాని, వున్నవాటిని పాడుపెట్టి, క్రొత్తవాటిని వేయడం ప్రయోజన రహితమైన పని.

అధ్వాన్నంగా వున్న కనుపర్తిపాటి రోడ్డును రాకపోకలకు యోగ్యం చేయవలసిందిగా నెల్లూరు హైవేసుశాఖను కోరుతున్నాను. సిందిగా హైవేసుశాఖను కోరుతున్నాను.

—ప్రవాసి. —చాటసారి.

## ముత్తుకూరు రోడ్డు

"పేరు కస్తూరివారు, యింటిలో గబ్బిలముల కంపు" అనేసామెత నెల్లూరు నుండి కావలి వరకు వున్న ముత్తుకూరురోడ్డుకు వర్తిస్తుంది. పేరుకు తారురోడ్డు; కాని అడుగు లోతు గుంటలేకుండా ఒక అడుగు లేదు! మరమ్మత్తులేని తారురోడ్డుకంటే, గుంటమిట్టలతో వున్న రోడ్డే ఎన్నోరెట్లు మేలుగావుంటుంది. ఈరోడ్డునవపుగూడా దృష్టి ప్రసరింపచేయవల

## పామూరు వీడ్కోలు

కనిగిరి పోస్టల్ ఇన్‌స్పెక్టరుగా నాలుగేళ్లు పనిచేసి నూజివీడుకు బదిలీయైన శ్రీ పి. సీతారామయ్యగారికి, 19 తేదీ పామూరు సబ్‌పోస్టాఫీసు భవనంలో వీడ్కోలు సత్కారం, తేనీటివిందు జరిగినవి. యస్. పి. యం. శ్రీ యస్. శ్రీరాములుగారు అధ్యక్షత వహించారు. పెక్కుమంది వక్తలు సీతారామయ్య గారి సాధువర్తనాన్నిగూర్చి, సేవలనుగూర్చి ప్రశంసించారు. పామూరు సబ్ ఆఫీసుక్రింద వున్న బ్రాంచి పోస్టుమాస్టర్లు మున్నగువారు 70 మంది పాల్గొన్నారు.

—ప. వి.

## దర్శి సమితి

పంచాయతీ సమితి సమావేశం 10 తేదీ శ్రీ దాసరిపాటి మహానంద గారి అధ్యక్షతన జరిగింది. 1960-61 బడ్జెటును, ఆ సంవత్సరంలో అమలు జరుపవలసిన అభివృద్ధి కార్యక్రమాలను చర్చించి ఆమోదించారు. సమితిలో హయ్యర్ గ్రేడులో పనిచేస్తున్న సెకండరీగ్రేడు వుపాధ్యాయులకు సెకండరీ గ్రేడు స్కేల్సు యివ్వాలని; కొచ్చర్లకోట నాగుల చెరువుకు గుండ్లకమ్మ కాలువ త్రవ్వించే స్కీమును వెంటనే అమలుజరపాలని; కల్లూరు నాయుడుపాలెం, వల్లెలకాలనీ, దర్శి పడమర గ్రామాల్లలో మధ్యాహ్న భోజనపథకం ప్రారంభించాలని తీర్మానించబడింది.

—ప. వి.

## జువ్వలదిన్నె ఎలక్షన్

ఖాళీయైన 2వ వార్డు పై ఎలక్షన్ 20 తేదీ తీవ్రపోటీలతో జరిగింది. ఈ స్థానానికి ముగ్గురు పోటీచేయగా, శ్రీ ముమ్మడిశెట్టి ఆదిశేషయ్యశెట్టిగారు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ప్రెసిడెంటు అభ్యర్థి ఓడిపోయాడు. దీర్ఘనిద్రలోవున్న సొసైటీ వగైరాలుగాకుండా, పంచాయతీ ప్రజోపయోగకరంగా వుండాలని గ్రామస్థుల ఆకాంక్ష.

—పక మణ్యం.

—కొరవ 11 వ పేజీలో

# జనవాణి

## రసాయనిక ఎరువులు: సొసైటీలు: సెంట్రల్‌బ్యాంకు

నెల్లూరుజిల్లా మార్కెటింగు సొసైటీవారు రసాయనిక ఎరువుల చిల్లరవ్యాపారం చేయుటకు అనేక సొసైటీలకు చిల్లర కోటా యివ్వక గత మూడు సంవత్సరాలనుండి నిరాకరిస్తుండగా; వ్యవసాయ సహకార రిజిస్ట్రారు, ఆర్. డి. ఓ., మార్కెటింగు సొసైటీ ప్రెసిడెంటు కలసికొని రూరల్ బ్యాంకులకు, క్రెడిట్ సొసైటీలకు రెండులక్షల రూపాయల వరకు కోటా యిచ్చారు.

సొసైటీలు ఎరువులు కొనుటకు సెంట్రల్ బ్యాంకులో అప్పుతీసుకొనవలసి వున్నది. కాని దామరమడుగు, నిడిముసలి మున్నగు చాల సొసైటీలకు సంఘ ఋణాధికారం లేదనే కారణంతో సెంట్రల్ బ్యాంకువారు అప్పుయివ్వ నిరాకరిస్తున్నారు. సాధారణంగా చిన్నసొసైటీలకు 5 మొదలు 30 వేల వరకు సంఘ ఋణాధికారమున్నది. ఆ మొత్తాన్ని సొసైటీలు సభ్యులకు అప్పులిచ్చి వున్నవి. అందువల్ల ఎరువులు కొనుటకు ఋణాధి

—కొరవ 11 వ పేజీలో

# దర్శి విద్యుచ్ఛక్తి పథకాలు

## 14½ లక్షల స్కీములు శాంక్షన్ అయినవి: దొనకొండ స్కీమునుగూడా అమలుజరపాలె-మహానందప్రకటన

ఎన్నో సంవత్సరాలనుండి దరిశితాలూకా చాల వెనుకబడివుండి నీటివసతులు చాలక వర్షాధారం పైననే ఆధారపడి ప్రతి సంవత్సరం తిండిగింజల కరువు ఏర్పడుతూ వున్నది. కొన్ని గ్రామాల్లో వున్న మోట బావులకుగూడా ఖరీదైన ఎరువులు, అధిక ధరలవల్ల దున్నపోతులు కొనలేక వ్యవసాయం లాభసాటిగా లేకుండావున్నది. కనుక వ్యవసాయోపయోగమునకై విద్యుచ్ఛక్తి సప్లయిచేసిన ఎడల మోటుబావుల ద్వారానైనా సమృద్ధిగా పంటలు పండించుకోవచ్చునని గతంలోనే, అర్జీలద్వారా, జిల్లా స్థాయిలో కమిటీలద్వారా ఆందోళన సాగించితిమి. ప్రభుత్వంవారు తాలూకాలోని కొన్ని ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుటకు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద స్కీములను శాంక్షను చేసినారు. శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో తాలూకా కేంద్రములకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలనే లక్ష్యంతో మన తాలూకా ముఖ్యకేంద్రము దర్శికిగూడా సప్లయిచేసినారు. కాని శ్రీ సంజీవయ్యగారి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలకు వెంటనే మిగతా ప్రాంతాల

—కొరవ 11 వ పేజీలో

## స్వర్గీయ కటికనేని వెంకట్రామారావు

సానుభూతి ప్రకటనలు

శ్రీ వన్నెలకంటి రాఘవయ్యగారు ఇలా ప్రకటిస్తున్నారు:—

"వెంకటగిరి రైతుఉద్యమంలో సర్వస్వము పోగొట్టుకొని అనేక బాధలుపడి ఏ ఫలితాన్ని కోరక పాటుపడి మొన్ననే స్వర్గస్థులైన తీరని లోటు కలిగించిన శ్రీ కటికనేని వెంకటరామారావుగారి అకాల మరణానికి సంతాపాన్ని పొందనివారుండరు. ఒకరి వెంబడి ఒకరుగా రాలిపోతున్న నిష్కళంకమైన దేశభక్తులలో శ్రీ రావుగారొకరు. వారి ఆత్మశాంతికి చింతిల్లుతు వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతున్నాను."

◆ ◆ ◆

నెల్లూరు జిల్లా జమీన్ రైతు సంఘాధ్యక్షులు శ్రీ గుజ్జలపూడి వెంకటసుబ్బానాయుడుగారు, వెంకట్రామారావుగారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి కుటుంబానికి తమ గాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి మరణం జమీన్ రైతు లోకానికి తీరని నష్టమని ప్రకటిస్తున్నారు.

సంతృప్తిని సౌందర్యాన్నీ రెంటినీ ఇవ్వగలరు



గుండాల
వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు—నెల్లూరు

PHILIPS INTERNATIONAL



B4CA87A/U
(AC & AC/DC)
Price: Rs. 440/- net.
(exclusive of all taxes)

6 Noval type valves ★ 4 wave bands with band-spread ★ 6 push-buttons ★ continuous high note tone control ★ Fly-wheel tuning ★ Fully tropic proof.

PHILIPS
novosonic
RADIO
A NEW WORLD IN SOUND

Authorised Philips Radio Dealer
SAINATHAN & Co.,
TRUNK ROAD NELLORE

